నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం 23 జనవరి 2023



బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ

నవ తెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో ప్రమాదవశత్తు తో మూడు గుడిసెలు పూర్తిగా కాలిపోవడంతో బాధిత కుటుంబాలను ఆదివారం పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరామర్శించి తన వంతు సహాయంగా ఒక్క కుటుంబానికి 5000 చొప్పున 3 కుటుంబాలకు 15వేల రూపాయలు,1క్వింటాల్ బియ్యంను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందిస్తాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్సి వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, స్థానిక సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ సలీం, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిక్షపతి,కొత్త కృష్ణయ్య, కొత్త అంజిలయ్య, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అట్లాంటిక్ కోచ్‌గా భరత్ కుమార్ ఎన్నిక

నవతెలంగాణ రాజాపూర్



మండల కేంద్రానికి చెందిన బీమాగాళ్ల భారత్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి హైదరాబాద్ అథ్లెటిక్స్ కోచ్ గా ఎన్నికైయ్యాడు. వచ్చేనెల 9 నుండి 12 వరకు బీహార్ లో నిర్వహించే అథ్లెటిక్స్ ఆటలకు కోచ్ గా వ్యహరించనున్నాడు.

మాటల తూటాలు

- అదును చూసి విరుచుకుపడుతున్న నాయకులు
- ఎలక్షన్లకు ఏడాది ముందుగానే రాజకీయ సమీకరణలు
- అవినీతిపై ప్రతిపక్షాలు... చేతకానివారని అధికార పక్షాలు
- ఉమ్మడి జిల్లాలో కనిపిస్తున్న ఎలక్షన్ల వాతావరణం



అధికార ప్రతిపక్ష నాయకులు ప్రజాప్రతినిధుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. సవాళ్లకు ప్రతి సవాలు విసురుతూ...ఉనికిని కాపాడుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ అధికార పక్ష టీఆర్ఎస్ నాయకుల మధ్య విమర్శలు మిన్నంటుతున్నాయి. అవినీతికి పాల్పడ్డారని ప్రతిపక్షాలకు చెందిన వారు విమర్శలు వ్యక్తం చేస్తే 70 ఏండ్లలో నీకు చేతగాని అనేక పథకాలను మేము అమలు చేశామంటూ అధికార పార్టీ నాయకులు చెబుతున్నారు. వాద ప్రతి వాదనలు మీడియా సమావేశంలో విమర్శలు చూస్తుంటే ఎలక్షన్లకు ఏడాది ముందుగానే ఎన్నికల వాతావరణం నెలకొన్నది. తమ నాయకుడే మచ్చలేని వారంటూ ఇరువురు చెప్పుకుంటున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ మధ్య రాజకీయ విమర్శలతో పాటు వ్యక్తిగత దూషణలు తారాస్థాయికి చేరుకున్నాయి.గతంలో ఎప్పుడైనా రాజకీయ నాయకులు మాట్లాడితే వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండేవారు. ప్రస్తుతం ఇరు పార్టీల నాయకులు సహనం కోల్పోయి వ్యక్తిగత దూషణలకు పాల్పడడం పట్ల ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. 15 రోజుల క్రితం కొల్లాపూర్‌లో మాజీ మంత్రి జూపల్లి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మధ్య వాద ప్రతి వాదనలు చేశారు. తర్వాత అచ్చంపేట ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు,మాజీ ఎమ్మెల్యే వంశీకష్ణ మధ్య మాటలు నిప్పులా మండుతున్నాయి. తాజాగా నాగర్ కర్నూల్ మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మధ్య వివాదాస్పద వ్యాఖ్యలు దుమారం లేపుతున్నాయి. మూడు రోజుల క్రితం నాగం జనార్ధన్ రెడ్డి మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. మట్టి మాఫియా ఇసుక అక్రమాలతో సంబంధాలు ఉన్నాయని వ్యాపారాలు తప్ప ఆయనకు రాజకీయాలు తెలియవని ఘాటుగా వాఖ్యనించారు. మార్కండేయ లిఫ్టు పనుల విషయంలో పరిశీలనకు వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్త వాళ్లే నాయకులు గొంతుపై కాలు పెట్టి చంపే ప్రయత్నం చేశారని ఆయన విమర్శించారు. దీని వెనకాల ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి హస్తముందని ఆరోపణలు చేశారు. మీడియాలో మాట్లాడిన నాగం ప్రతి మాటకు మర్రి జనార్ధన్ రెడ్డి ప్రతిస్పందించారు. నల్ల మట్టి అక్రమాలలో నా ప్రమేయం ఉన్నట్లు రుజువైతే ఒక్క క్షణం అయినా పదవిలో ఉండనని సవాల్ విసిరారు. కార్యకర్తల తోపులాటలో కిందపడిన వ్యక్తిని గొంతుపై తొక్కినట్లుగా చిత్రీకరించి దానికి నన్ను విమర్శలు చేయడం ఎంతవరకు సభబని ఆయన అన్నారు. నాగం జనార్ధన్ రెడ్డికి ఏమి చేతకాదు ఎవరైనా కార్యకర్త కింద పడితే ఆస్పత్రి వరకు బాధితున్ని మోసుకెళ్తాను నాగం మోసుకెళ్తాడా అని ప్రశ్నించారు. గతంలో నాగం రాజ్యాంగమే తెలియని మర్రికి పరిపాలన చేతకాదాని వ్యక్తిగత దూషణలకు పాల్పడ్డారు. ఇరువురి మధ్య జరుగుతున్న మాటల తూటాలు చూస్తుంటే ఇది ఎంతవరకు దారితీస్తదోనని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే బరువులు మోయడం కాదు బాధ్యతలను నెరవేర్చాలి



ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి నేను తింటాను. బరువు మోస్తానని అన్నాడు. అది ఆయన శరీర దారుణ్యానికి సంబంధించిన విషయం. నాగం జనార్ధన్ రెడ్డి తన విజ్ఞానంతో పదిమందికి శస్త్ర చికిత్సలు చేసి ప్రాణాలను నిలబెడతాడు. ఈ విషయంలో మర్రి జనార్ధన్ రెడ్డి రాగలడా. ఎవరి సత్తా వారిది. ఒకరి సత్తా ఒకరికి ఉండదు. అందుకే ఎవరైనా వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలి.

అర్థం రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్, నాగర్ కర్నూల్ జిల్లా

మచ్చలేని మర్రి పై అబండాలు వేస్తున్నారు

ఎనిమిదేండ్ల కాలంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని అనేక రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడు.బడుగు బలహీన వర్గాలకు పెండ్లిలు పక్కనే ట్యాంక్ బండ్ సుందరీ కరణ పట్టణంలో సువిశాలమైన రోడ్లు కోట్ల రూపాయలు పెట్టి ప్రభుత్వం పాఠశాలల భవనాల నిర్మాణం చేస్తున్నారు. ఇంత అభివద్ధి చేస్తూ మచ్చలేని నాయకుడిగా ఉన్న మర్రి పై ఎందుకు అబండాలు వేస్తున్నారు.

జక్క రఘునందన్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా



ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లలివ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లలివ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయం లో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు పేదల సంఖ్య పెద్ద ఎత్తున పెరుగుతున్నదని తెలిపారు. ఆకలి, దరిద్రం, పౌష్టిక ఆహార లోపం, మహిళల్లో రక్తహీనత కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలో వచ్చినంక కుబేర్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. దేశ సంపద మొత్తం కూడా ఒక్క శాతంగా ఉన్న పెట్టుబడిదారుల దగ్గరికి పోగౌతుందని ఎనిమిది సంవత్సరాల మోడీ పాలనలో అంబానీ, అదాని ఆస్తులు పెద్ద ఎత్తున పెరిగాయని అన్నారు. రోజు రోజుకు నిరుద్యోగం పెరిగి ఉద్యోగాలు లేక యువతీ యువకులు మరోపక్క రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు.రోజుకు వ్యవసాయ కార్మికుల సంఖ్య దేశవ్యాప్తంగా పెరుగుతున్నది. కానీ వారికి సరైన ఉపాధి లేదని అన్నారు.విద్యా, వైద్యం పేదలు అందుకునే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వ విద్య వైద్యానికి తగిన నిధులు కేటాయించి పేదలందరికీ ఉచిత విద్యా, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్, జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతు ,పాండు, సహాయ కార్యదర్శి భగవంతు, బి హన్మంతు, నాయకులు అండలు, సాయిలు జంగయ్య కురుమూర్తి పాల్గొన్నారు.

'బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా చేపట్టాలి'



నవతెలంగాణ-మహబూబ్ నగర్

త్వరలో చేపట్టనున్న ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను పారదర్శకంగా చేపట్టాలని ఆల్వేస్ ప్రొగ్రెసివ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ జిల్లాశాఖ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ రఫీక్, సయ్యద్ జలీలుద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏపీయూటీఏ జిల్లా సమావేశంలో వారు మాట్లాడుతూ పదోన్నతులు, బదిలీల్లో ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఇతర మీడియం ఉపాధ్యాయుల మాదిరిగా ఉర్దూ మీడియం టీచర్ల సీనియార్టీ జాబితాను బహిరంగంగా ప్రకటించాలని కోరారు. గతంలో చేపట్టిన పదోన్నతులు, బదిలీల్లో ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల సీనియార్టీ లిస్టులో అన్యాయం జరిగిందన్నారు. సీనియార్టీ ప్రకారం ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు పదోన్నతులు. బదిలీలు చేపట్టాలని కోరారు. కొన్ని జిల్లాలో ఒక్కటే ఉన్న ఉర్దూ మీడియం టీచర్ పోస్టులను జోనల్ కింద చేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆల్వేస్ ప్రొగ్రెసివ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ జిల్లాశాఖ ఉపాధ్యక్షులు అహ్మద్ మొహియొద్దీన్, కోశాధికారి మహ్మద్ యూనుస్. మీడియా కార్యదర్శి అబ్దుల్ వాసే, మహిళా విభాగం ప్రతినిధి నఫీస్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

పూరిగుడిసెలోనే నివాసం

- డబుల్ బెడ్ రూమ్ కోసం ఎదురుచూస్తున్న వైనం
- మాజీ గిరిజన మహిళ సర్పంచ్ దేవమ్మ అవేదన



నవతెలంగాణ - బాలానగర్

ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవలు చేసిన సర్పంచ్ నాటి నుండి నేటి వరకు పూరిగడిసెలోనే నివాసం గడుపుతున్నదని మాజీ సర్పంచ్ గిరిజన మహిళ అవేదన. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని గుండేడు పంచాంగ గడ్డ తండాకు చెందిన గిరిజన మహిళ 1996 -97 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు హయాంలో సర్పంచ్ గా దేవమ్మ ఎన్నికయ్యారు. గ్రామానికి చంద్రబాబు నాయుడు కూడా ఆహ్వానించారు. అందరికీ అన్ని చేశాను. నేను ఏమి చేసుకోలేకపోయానని నేడు డబుల్ బెడ్ రూమ్ కోసం ఎదురుచూస్తున్న గిరిజన మాజీ సర్పంచ్ దేవమ్మ లాలు నాయక్ నవతెలంగాణ గ్రామానికి వెళ్లి సర్వే చేస్తుండగా సమస్య వెలుగులోకి వచ్చింది. తాను సర్పంచ్ అయినప్పుడు అందరికీ పెన్షన్ ఇప్పించాన బాలానగర్ జాతీయ రహదారి నుండి ఉడిత్యాల వరకు బ్యూటీ రోడ్డు కోసం చంద్రబాబు నాయుడుకి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు అన్ని సకల సదుపాయాలు గ్రామానికి గిరిజన తండాలకు చేయించాను కానీ తాను పేరు కోసం చేసిన తప్ప సంపాదన కోసం చేయలేదని వాపోయారు నేడు సొంత స్థలం ఉన్నది డబుల్ బెడ్ రూమ్ అయినా వస్తుందో ఏమోనని ఆశాతో కాలం గడుపుతున్నట్లు మాజీ సర్పంచ్ దేవమ్మ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరినతాండాల్లో ఉన్న నిరుపేదలకు స్థలం ఉన్నవారికి డబల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని కోరారు.

పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

జడ్చర్ల పట్టణంలోని కావేరమ్మపేట ఉర్దూ మీడియం పాఠశాలలో 1992 నుండి 2002 వ సంవత్సరం వరకు చదివిన పూర్వ విద్యార్థులు, విద్యార్థినిలు కలుసుకున్నారు. ఈ యొక్క సమ్మేళనంలో వారు వ్యక్తిగత విషయాలు కుటుంబ పరిచయాలు చేసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు, అందరూ కలిసి పండగలాగా చేసుకున్నారు. ఈ యొక్క సమ్మేళనంలో ముఖ్యంగా సయ్యద్ అల్మాస్, ఖలీద్, ఖలీల్, అహ్మద్‌లు ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. చాలా సంవత్సరాల తర్వాత ఈ విధంగా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- గండీడ్

మండల పరిధిలోని చిన్నవార్వాల్ గ్రామానికి చెందిన కోస్గి.లక్ష్మమ్మ అనారోగ్యంతో ఆదివారం మరణించారు.విషయాన్ని తెలుసుకున్న కె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి బాధిత కుటుంబానికి తక్షణసాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు భాస్కర్ రెడ్డి, చిన్న నరసయ్య, కృష్ణయ్యతదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకుల సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్నగర్ జిల్లాలోని 10 మైనార్టీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అల్ప సంక్షేమ శాఖ అధికారి కేటీ పాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఆరు ఏడు ఎనిమిది తరగతులు మిగిలి ఉన్న సీట్లు భర్తీ చేస్తున్నామని తెలిపారు. అలాగే 2022- 23 ఏడాదికి ఐదవ తరగతిలో చేరే విద్యార్థుల నుండి ప్రవేశ పరీక్ష కోసం ఈ నెల 30వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో కానీ జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో గాని నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

మతోన్మాదాన్ని ఓటు బ్యాంకుగా మారనివ్వొద్దు : సీఐటీయూ

నవ తెలంగాణ - వనపర్తి

దేశంలో మతోన్మాదాన్ని ఓటు బ్యాంకుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని అడ్డుకొని తీరాలని సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. బెంగళూరులో జరుగుతున్న సి ఐ టి యు 17వ అఖిలభారత మహాసభలకు హాజరయ్యారు. బెంగళూరులో జరుగుతున్న మహాసభలు నాలుగు అంశాలపై కమిషన్ పేపర్లు విడుదల చేసి వాటిపై చర్చించినట్లు ఆయన తెలిపారు. మతోన్మాదం అనే అంశంపై ఆయన మాట్లాడుతూ నేడు భారతదేశానికి భిన్నత్వంలో ఏకత్వంగా జీవిస్తున్న ఈ దేశాన్ని మతోన్మాదులు ఓట్ల కోసం మతం ను మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని దీనికి వ్యతిరేకంగా మతసామరస్యం కోసం లౌకిక రాజ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. మతం వేరు- మత ఉన్మాదం వేరు భారతీయులు మతం ఆచరించవచ్చు. మత సాంప్రదాయాలు పండుగలు ఎవరివాళ్లు చేసుకోవచ్చు. కానీ మతం పేరు మీద రెచ్చగొట్టడం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడం తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు. హిందుత్వం మతోన్మాదులు శాస్త్రాన్ని పక్కన పెట్టి మూఢనమ్మకాలు పెంచి పోషిస్తున్నారు. మనుధర్మాన్ని అనుసరిస్తూ భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి లౌకిక రాజ్యం లేకుండా చేస్తోంది. దీన్ని ప్రతిగతించాలి. ఆర్ఎస్ఎస్ - బిజెపి గోబెల్స్ ప్రచారం నిర్వహిస్తూ ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజం మవుతుందని ధోరణితో వ్యవహరిస్తున్నదని దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. మైనార్టీ మతోన్మాదాన్ని కూడా తీవ్రంగా ప్రకటించాలని అన్నారు.అన్ని పండుగాల్లో సీఐటీయూ జోక్యం పెరగాలి.ప్రత్యామ్నాయ సాంస్కృతి ప్రతి అంశంపై ఆచరణాత్మక చర్యలు చేపట్టాలన్నారు. ఈ మహాసభల్లో సీఐటీయూ ఉమ్మడి జిల్లా ప్రతినిధులు ఎస్. కురుమూర్తి, ఆర్. శ్రీనివాసులు, వి.వి. నరసింహ తదితరులు పాల్గొన్నారు.



చట్టం వచ్చినా.. మారని అలవాటు!

నవతెలంగాణ- ఆత్మకూర్



ప్లాస్టిక్ సంచుల వాడకంపై సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధిత చట్టం వచ్చి జూలై 1 2022 నుండి అమలైతున్న ప్రజలు గాని, వ్యాపారస్తులు మార్పు రావడం లేదు. అందుకు మున్సిపాలిటీ అధికారులు వ్యాపార దుకాణాలను పరిశీలించి అపరాధ రుసుము వేస్తున్నారు. అయినా ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉంది. ప్లాస్టిక్ వాడకం వలన ప్రజలకు వాతావరణంలో జరిగే మార్పుల గురించి అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది .ముఖ్యంగా ప్లాస్టిక్ వాడే ప్రతి వారికి ముఖ్యంగా జీర్ణకోశ వ్యాధులపై ప్రభావం పడుతుందని వైద్యులు తెలిపారు. అలాగే మనం వాడే తినే వస్తువులు వలన కూడా ప్లాస్టిక్ ప్రభావితం చేస్తుందని మనం వాడి పడేసిన ప్లాస్టిక్ కాగితాలను తినే జంతువులు వాటి కూడా జీర్ణం కోసం వ్యాధులు వచ్చి చనిపోయే ప్రమాదం ఉందని వైద్యులు తెలియజేస్తున్నారు. అలాగే వాతావరణంలో ఆక్సిజన్ తగ్గి విషవాయువులు పెరిగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలియజేస్తున్నారు. వ్యాపారస్తులు వినియోగదారులు కవర్లు అడుగుతున్నారని పేర్కొం టున్నారు, అలాగే హెూల్సేల్ దుకాణదారులు ప్లాస్టిక్ ఉత్పత్తిని నిలుపు చేయాలని కోరుతున్నారు. ఏది ఏమైనా ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రతి ఒక్కరికి వాటి వలన అనర్థాలు ఎదురైతే తప్ప అలవాట్లు మారే పరిస్థితి కనబడటం లేదు

గుంతకు మోక్షమెప్పెడో.. ?

- రైతుల ఆవేదన.
- ఇబ్బందికరంగా మురుగునీరు కాల్వ



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి ప్రక్కన మన గ్రోమోర్ ఎరువుల దుకాణం. దుకాణం. ముందు ఏడాది కాలం కింద గ్రామ సర్పంచ్ మురుగునీరు ఇండ్లలోకి వెళ్తుందని కాల్వ తీశారు. పైపులు వేయడానికి సర్పంచ్ విజయలక్ష్మి, తిరుపతి సిద్ధంగా ఉన్నప్పటికీ జాతీయ రహదారి జీఎంఆర్ సంస్థ మీరు పైపులు వేయరాదు. మా ఇన్స్టుమెంట్ ప్రకారం మేము వేస్తామని టోల్గేట్ యజమానులు చెప్పారు.దీంతో సర్పంచ్ వదిలేశారు. ఏడాది కాలం నుండి జీఎంఆర్ సంస్థ పనులు చేపట్టకపోవడంతో గుంత యధావిధి గానే ఉండిపోయింది రైతులు ఎరువులకువచ్చి పలు ఇబ్బందులకు గురి అవుతున్నారని రైతు సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి తెలిపారు. ఎరువులు తీసుకోవడానికి రైతులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నామని వెంటనే గుంత పూడ్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్య సర్పంచ్ నేషనల్ హైవే అథారిటీ గాని ఎమ్మెల్యే గాని చొరవ తీసుకొని పరిష్కారం చేయాలని ఆయన కోరారు.

చేపల మార్కెట్‌ను తొలగించండి

- ప్రభుత్వ కార్యాలయం ఆవరణ నుంచి చేపల మార్కెట్ తొలగించండి.
- ప్రయాణికుల ఇబ్బందులు
- పట్టించుకొని పాలకులు

నవతెలంగాణ -బాలానగర్

ప్రతి శుక్రవారం నిర్వహించే వారాంతపు సంత ప్రభుత్వ కార్యాలయాల ఆవరణ నుంచి తొలగించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది రమణారెడ్డి అన్నారు.చేపల మార్కెట్ ఇక్కడ ఉన్నందువలన దుర్వాసనతో కార్యాలయాలకు వచ్చే ప్రజల సైతం దూరపాంతరం వెళ్లే ప్రయాణికుల ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు.వారాంతపు సంత శుక్రవారం బాలానగర్ మండల కేంద్రానికి పరిసర ప్రాంతాల నుండి గద్వాల. జూరాల ప్రాజెక్టు కోయిల్ సాగర్ డిండి హైదరాబాద్ పలు ప్రాంతాల నుండివిక్రయిస్తుంటారని గుర్తుచేశారు. అయితే ఇక్కడ పరిశ్రమంలో పనిచేసే కార్మికులు మాంసం చికెన్ ఎక్కువ ధరలు పెట్టి కొనలేని పరిస్థితిలో ఉన్నామని ప్రయాణికులు తెలిపారు. చేపలకు వారం వారం ఎక్కువ సంఖ్యలో వచ్చి చేపలను విక్రయిస్తున్నారని ప్రభుత్వ కార్యాల ఆరాల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.



చేపల కోసం బార్లు తీరిన జనం



‘ఉపాధ్యాయ బదిలీల్లో పారతదర్శక పాటించాలి ’

వనపర్తి : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండ పారదర్శక పాటించాలని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ .రవి ప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం వనపర్తి జిల్లా కార్యాలయంలో ఆఫీస్ బేరర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలఘ పోరాటాలకు ప్రభుత్వం స్పందించి పదోన్నతులు,బదిలీలకు పూనుకోవడం హర్షనీయమన్నారు.జీవో 317 బాధ్యత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, 13 జిల్లాల భార్య భర్తల కేసులను వెంటనే పరిష్కరించి కోరారు. తమ న్యాయమైన సమస్య కోసం దీక్ష చేస్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన ల డి. కృష్ణయ్య, ఉపాధ్యక్షురాలు కే .జ్యోతి, కోశాధికారి ఎండి హామీద్, కార్యదర్శులు బి ,వెంకటేష్, తిమ్మప్ప,అరుణ, చిరంజీవి,మురళి, హన్మంతు, లక్ష్మణ్ గౌడ్ , యం.కృష్ణయ్య,ఎ.వెంకటేష్, పాల్గొన్నారు.

ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు

వనపర్తి : పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్, సేవా భారతి, లైన్స్ క్లబ్ గ్రీన్ ల్యాండ్ సంయుక్త సారధ్యంలో గ్రహణ మొర్రి , కాళ్ళ చేతులు వంకర పోయిన వారికి, కాలిన గాయాలతో చర్మం తెల్లగా మారిన వారికి ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంపు నిర్వహించామని పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమెరికా ప్రముఖ డాక్టర్లచే హైదరాబాదులోని డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్ట్ సీతారాం బాగ్ ఓల్డ్ మల్లేపల్లి హైదరాబాదులో చికిత్స చేస్తారని పేర్కొన్నారు. చికిత్స కావలసినవారు తమ పేర్లు ఈ నంబర్లకు 9542433427 లేదా7981668150 కు ఫోన్ ద్వారా సంప్రదించి నమోదు చేసుకోవాలన్నార్సు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా ?

- పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి
- గాలి జనార్ధన్ రెడ్డికి పట్టిన గతి నీకు పడుతుంది
- మాదిగలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అన్యాయం



నవతెలంగాణ- మహబూనగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అధికారం చేపట్టిన టిఆర్ఎస్ నాయకులు నియంతలుగా మారిపోయారు. ఇచ్చిన వాగ్దానాలు మరిచి సామాజికంగా అత్యంత వెనుకబడిన వారిపై దాడులకు పాల్పడుతున్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత మొదటి ముఖ్యమంత్రి దళితులేనన్న కేసీఆర్ నేడు దళితుల మెడలపై కత్తులు పెడుతున్నాడని పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో దళిత గిరిజన ఆత్మగౌరవ బహిరంగ సభ డిసిసి అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ..... రాష్ట్రంలోని అత్యంత కీలకమైన వ్యక్తులలో నాగం ఒకరిని ఆయనతో పెట్టుకున్న గాలి జనార్దన్ రెడ్డి కటకటాల పాలైన విషయం గుర్తు చేశారు. గొంతు పై దొరల కు కేంద్ర బిందువుగా టిఆర్ఎస్ అయితే పెట్టుబడిదారులకు బిజెపిగా సింబల్ గా ఉందని కాంగ్రెస్ మాత్రం దళిత గిరిజనులకు చేయూత ఇచ్చే పార్టీ అని గుర్తు చేశారు. టిఆర్ఎస్ విధానాలు నచ్చక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐఏఎస్ మురళి ప్రవీణ్ చంద్రలాంటి సివిల్ సర్వీస్కు చెందిన మేధావులు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిజాములను తరిమికొట్టిన ఈ ప్రజలు కేసీఆర్ ఓ లెక్క కాదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రాజెక్టులను కట్టిన చరిత్ర కాంగ్రెస్ కి దక్కుతుందని ఆయన అన్నారు. కాదని నిరూపిస్తే ఏ ప్రాజెక్టు దగ్గరికైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన సవాల్ విసిరారు. 1200 మంది దళిత బహుజనులు ఆత్మ బలిదానాలతో వచ్చిన తెలంగాణ పునాదుల మీద కెసిఆర్ కుటుంబ పాలన చేస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మూడు సంవత్సరాల క్రితం ముహూర్తం పెట్టిన మార్కండేయ ప్రాజెక్టు పరిశీలనకు వెళ్లే అర్హత సీనియర్ నాయకులు నాగం జనార్ధన్ కి లేదా అని ఆయన ప్రశ్నించింది. ప్రాజెక్టు పనుల పరిశీలనతో పాటు ప్రశ్నించిన దళితుడు గిరిజన నాయకులు పడగొట్టి మెడపై కాలు పెట్టి హత్యాయత్నం చేయడం అత్యంత దారుణం అన్నారు. రాష్ట్రం రాగానే దళితులకు మూడెకరా భూమి ఇస్తానని చెప్పి ఇప్పుడు ఆ మాట ఎత్తడం లేదని అన్నారు. రెండు పడకల గదులు రుణమాఫీ నిరుద్యోగ భృతి ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల్లో తాగుబోతు ముఖ్యమంత్రి కేసీఆర్ను బొంద పెట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఆస్తి అంతస్తులు ఉన్నాయని విర్రవీగుతున్న మరి జనార్ధన్ రెడ్డికి 99 తప్పులు పూర్తయ్యాయని ప్రజాక్షేత్రంలో ఆయనకు శిక్ష తప్పదని హెచ్చరించారు. నీకన్నా వేలకోట్ల ఆస్తులు ఉన్నవారు అనేకమంది ఉన్నారని ఆస్తులు ఉన్నాయన్న పేరుతో విర్రవీగడం సరికాదన్నారు. బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలక పార్టీలు దళిత బహుజనుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నాయని ఆయన విమర్శించారు. 76 ఏళ్ల స్వతంత్ర పాలనలో నేటికీ దళితులపై దాడులు చేయడం ప్రజాస్వానికి మన్నారు. తెలంగాణ సాయుధ పోరుతోపాటు భూస్వాములను పీకల నొక్కిన ఈ ప్రాంతంలో వెల్లివిరిసిన నక్సలైట్ల ఉద్యమం ఆగడాలను అరికట్టిన విషయం గుర్తు చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో జూరాల నెట్టెంపాడు కోయిల్ సాగర్ బీమాతోపాటు కల్వకుర్తి పూతల పథకాలను ప్రారంభించి పూర్తిచేసిన ఘనత కాంగ్రెస్ ఇదేనని ఆయన పుట్టు చేశారు. రాష్ట్రం వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కాసిం రాజ్విలకు మించిన కల్వకుంట్ల కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్ ఠాక్రే మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి చిన్నారెడ్డి మాజీ ఎంపీ మల్లురవి ,కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిలు సంపత్ కుమార్, రాష్ట్ర నాయకులు మల్లు భట్టి విక్రమార్క ,నాయకులు ఉబేదుల్లా కోత్వాల్ ,షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ రాజయ్య ,అర్థం రవి, తదితరులు పాల్గొన్నారు.





సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులందజేత

నవ తెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మండలంతో పాటు.. మున్సిపాలిటీ కేంద్రానికి మొత్తం 29 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా.. ఎమ్మెల్యే నివాసం అన్నాసాగర్ గ్రామ క్యాంపు కార్యాలయంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.కొత్తకోట మున్సిపాలిటి కేంద్రానికి 9 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా.. కొత్తకోట మండలానికి మరో 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ మంజూరు చేసి ఆల వెంకటేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణ సాధించాక ప్రతి కుటుంబం లబ్ధి పొందే విధంగా పథకాలు రచించారని..లబ్ది పొందిన ప్రతి కుటుంబం సీఎం కేసీఆర్ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అలాగే ఆదివారం హైదరాబాద్ లో ఉంటున్న బాధిత కుటుంబానికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక పాల్గొన్నారు.

నేరాలను అదుపు చేసేందుకే కార్డెన్ సెర్చ్ : డీఎస్పి



నవతెలంగాణ- అమరచింత

నేరాలను అదుపు చేసేందుకే కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని వనపర్తి జిల్లా డీఎస్పీ ఆనంద్ రెడ్డి అన్నారు. ఆదివారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో డిఎస్పీ ఆనంద్ రెడ్డి.మాట్లాడుతూ. వనపర్తి జిల్లా ఎస్పీ అపూర్వ రావ్ ఆదేశాల ప్రకారం తెల్లవారుజామున 4 గంటల 30 నిమిషాలకు పాత, కొత్త ఎస్సీ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పోలీసుల సిబ్బందితో అమరచింత మున్సిపాలిటీలోని 4,5 వార్డులలో ఇంటింటికి తిరుగుతూ తనిఖీలు చేపట్టగా ధ్రువ పత్రాలు, లైసెన్స్, డ్రైవింగ్, ఇన్సూరెన్స్, లేనటువంటి 42 బైకులు, రెండు ఆటో లను స్వాధీనం చేసుకున్నామన్నారు. రానున్న రోజులలో మరింత తనిఖీలను నిర్వహించి నేరాలను మరింత అందులోకి తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహన దారులకు తప్పనిసరిగా సరిగా మీ ద్విచక్ర వాహనాలకు బండి లైసెన్సు ధ్రువ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని ద్విచక్ర వాహనదారులకు ఆయన అవగాహన కల్పించారు. ఏ వాహనానికైనా ధ్రోపత్రాలు లేనిచో వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంద నీ ఆయన పేర్కొన్నారు. ఈ కార్డెన్ సెర్చ్ లో వనపర్తి జిల్లాలోని ముగ్గురు సీఐలు, పదిమంది ఎస్ఐ లతోపాటు, ఏ ఎస్ ఐ లు ఐదు మంది, 70 మంది పోలీస్ సిబ్బందితో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ రత్నం, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి సిఐ ప్రవీణ్ కుమార్, అమరచింత ,ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు శివ నాగేశ్వర్ నాయుడు, పుట్ట మహేష్ గౌడ్, మంజునాథ్ రెడ్డి వీరితోపాటు పలువురు పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆచ్చన్న మృతి



పెబ్బేరు : పెబ్బేరు మున్సిపల్ కేంద్రం లో మాజీ వార్డు నెంబర్ కుమ్మరి అచ్చన్న అనారోగ్య రీత్యా ఆది వారం మరణించారు. విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి వారి ఇంటికి వెళ్ళి వారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి భార్యకు దాహన సంస్కారాల కోసం ఖర్చు నిమిత్తం 5000/-రూ ఆర్థిక సహాయం చేశారు. తమ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నివాస్ గౌడ్, జిల్లా యూత్ నాయకులు రంజిత్ కుమార్,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు,జిల్లా బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బి.జానకి,యాపర్ల రామిరెడ్డి, టౌన్ ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్,యూత్ నాయకులు రణధీర్ రెడ్డి,పాతపల్లి చంద్రశేఖర్, భాను,వినయ్,కాసిమ్ తదితరులు పాల్గొన్నారు.

‘ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం ’



కొత్తకోట : ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి.. విషపూరిత రోగాల నుండి.. క్యాన్సర్ లాంటి భయంకరమైన రోగాలను కాపాడ డానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ సూచన మేరకు పట్టణంలో కొనసాగుతున్న షాపుల పై రైడింగ్ చేసి జరిమానా విధించారు. ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధించిందని.. ప్లాస్టిక్ కవర్లను వాడితే జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్,మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలందరికీ డబల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ - అమరచింత

పేదలందరికీ డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని వనపర్తి జిల్లా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ అన్నారు. ఆదివారం మదనపురం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కెసిఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చినా కూడా ఎన్నికల ముందు ఇచ్చిన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ కట్టించి ఇస్తామన హామీలను నెరవేర్చలేదని ఆయన అన్నారు. ఇప్పుడేమో కేసీఆర్ స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మించుకునేందుకు 3 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పడం సరైన పద్ధతి కాదని ఇండ్లు నిర్మించుకోవాలంటే 3 లక్షల రూపాయలు సరిపోవని ఇండ్లు లేని పేదవారికి కనీసం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నానన్నారు. కెసిఆర్, హరీష్ రావు లు అనేకసార్లు పేదలకు అందరికీ డబల్ బెడ్ రూంలో నిర్మించి ఇస్తామని అనేకసార్లు ప్రకటనలు చేయడం జరిగిందన్నారు. ఆ హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా నిరుద్యోగ సమస్యను కూడా పరిష్కరించాలని పేదలు వ్యవసాయ కూలీలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మదనపురం మండలంలోని బుడ్డల మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని కనీస వేతనాలు అమలు అయ్యేంతవరకు సిపిఎం పార్టీ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మదనపురం మండల కార్యదర్శి ఎస్ రాజు, మండల నాయకులు వెంకట రాములు ,విష్ణు, చెన్నయ్య , చిరంజీవి, మన్యం ,నారాయణ పలువురు పాల్గొన్నారు.

27న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ- పెబ్బేరు

జనవరి 27న కలెక్టర్ కార్యాలయం దగ్గర బిల్డింగ్ ఆధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ధర్నాను విజయవంతం చేయాలని బిల్డింగ్ ఆధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు కోరారు. ఆదివారం పెబ్బేరు మండల కేంద్రంలో బిల్డింగ్ ఆధార్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ కమిటీ సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము బిల్డింగ్ వర్కర్స్ కు మోటార్ సైకిల్ ఇస్తామని హామీ ఇచ్చారని నేటికీ అమలు కాదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ సంబంధించిన పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించి నష్ట పరిహారం వెంటనే ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డు లో కమిటీని నియమి ంచాలని చెప్పారు బిల్డింగ్ వర్కర్స్ కు ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు.ఈనెల 27న కలెక్టర్ కార్యాల యంలో ధర్నా ఉంటుందన్నారు. పెబ్బేరు మండలంలోని అందరూ బిల్డింగ్ కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో సిఐటియు పెబ్బేరు మండల కన్వీనర్ శాంతమూర్తి, గుమ్మడం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గోవిందు, సుగురు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు స్వామి కోశాధికారి రమేష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం, రాము, బిల్లింగ్ కార్మికులు బి వెంకటయ్య,జి గోవిందు,బ్రహ్మయ్య ,పాల్గొన్నారు.

ఫైనల్‌కు చేరినా మదీనా నగర్ క్రికెట్ టీం

నవ తెలంగాణ- కొత్తకోట



కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కొనసాగుతున్న బుల్స్ ఎలెవన్ క్రికెట్ టోర్నమెంట్లో 43 టీంలు పాల్గొన్నాయి. మొదటి సెమి ఫైనల్లో కొత్తకోటకు చెందిన మదీన నగర్ క్రికెట్ టీం ఫైనల్ కు చేరుకుంది. ..రెండవ సెమీఫైనల్ ఆడుతున్న ఆత్మకూరు..విద్యానగర్ క్రికెట్ టీం సభ్యులకు కొత్తకోట మాజీ జడ్పీటీసీ సభ్యులు పొగాకు విశ్వేశ్వర్ పరిచయం చేసుకొని బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. ఇదిలా ఉండగా కొత్తకోట మున్సిపాలిటీ మదీనా నగర్ క్రికెట్ టీం ఫైనల్ కు చేరుకోగా.. కౌన్సిలర్ ఖాజ మైనోద్దీన్ క్రికెట్ టీం సభ్యులకు అభినం దించి కప్ సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల టీఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, ఉమ్మడి జిల్లాల విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీనుజీ,మున్సిపల్ కౌన్సిలర్లు రామ్మోహన్ రెడ్డి, ఎరుకలి తిరుపతయ్య,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, సింగిల్ విండో డైరెక్టర్ బాలకృష్ణారెడ్డిలు పాల్గొనగా.. టోర్నమెంట్ ను అర్గనైజ్ చేస్తున్న.. బిఆర్ఎస్ యూత్ నాయకులైన వికాస్,మహేష్, చింటూ,బ్యాంక్ శ్రీకాంత్ లకు మాజీ జెడ్పిటిసి సభ్యులు పొగాకు విశ్వేశ్వర్ అభినందించారు.

బండలాగుడు పోటీలను ప్రారంభం

నవతెలంగాణ- పెబ్బేరు



రైతు సంబరాలపై రైతులు ఆసక్తి చూపడం వల్ల బండలాగుడు పోటీలను నిర్వహిం చడం అభినం దనీయమని, ప్రజలను పోటీలను చూస్తా ఉంటే ఎంతో తెలియని ఉత్సవం వస్తుందని మన సంస్కృతి సంప్రదాయాలకు అంత శక్తి ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి అన్నారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీ చౌడేశ్వరి దేవి జాతర ఉత్సవాల్లో భాగంగా జాతీయస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను మూడవరోజు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ పోటీలను మొగిలి సత్య రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాలు, బండలాగుడు పోటీలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందయని తెలిపారు. ఈ సందర్భంగా రైతు కమిటీ నాయకులు శాలువాతో సత్కరించి ఆర్థిక సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రాములు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ స్థాయికి ఎదగాలి : జగన్నాథ్ రెడ్డి

నవతెలంగాణ- అమరచింత

విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాలతో పాటు విద్యా రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని బి ఆర్ ఎస్ నాయకులు వి జేఆర్ ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త వర్కటం జగన్నాథ్ రెడ్డి అన్నారు. శనివారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని రాత్రి సమయంలో జడ్పీహెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇంతకుముందు మా పాఠశాలలో సరైన టాయిలెట్స్ లేవని తెలపడంతో టాయిలెట్స్ నిర్మించేందుకు కొంత డబ్బులు సహాయం చేయడం జరిగిందన్నారు.



అట్టి టాయిలెట్స్ పనులను నిర్మాణాలను చేపట్టడం జరిగిందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారన్నారు. సామాజిక సేవ రంగాలలో సుస్థిర స్థానం సంపాదించుకోవాలని ఇంకా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ఇంకా ఎక్కువ చేసి ప్రజల మన్ననలు పొందాల నీ విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.14 లక్షల రూపాయలతో 3500 తెలుగు మీడియం ఆరు లక్షల రూపాయలతో, 1500 ఇంగ్లీష్ మీడియం ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ బుక్స్ ను పదవ తరగతి చదువుతున్న బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థు లకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యా శాఖకు మార్పుకు అనుగుణంగా11 పేపర్లకు గాను ఆరు పేపరులకు కుదించడం జరిగిందన్నారు. వాటికి అనుగుణంగానే ప్రముఖ విద్యావేత్తల చేత ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ తయారు చేయడం జరిగింది అన్నారు. ఈ స్టడీ మెటీరియల్ తో విద్యార్థులు బాగా కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన విద్యార్థు లకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బలరాముడు, వెంకటన్న, విజయ ప్రకాష్, టి రాజేష్, సురేష్, పందు ,ముఖ భాయ్, రాములు, మధు పి ఈ టి పాల్గొన్నారు.

పారామెడికల్ కోర్సులకు పెరుగుతున్న ఆదరణ



నవతెలంగాణ -ఆత్మకూర్.

ఆత్మకూరు పట్టణ మరియు పరిసర గ్రామాలు, పరిసర మండల ప్రాంత విద్యార్థులకు ఉపాధికి లోటు లేని పారామెడికల్ కోర్సులు ఆదరణ ఎంతగానో పెరుగుతుందని శ్రీ ప్రతిభ పారామెడికల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి షబ్బీర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన పలు విషయాలు నవతెలంగాణతో తెలిపారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్ర, దేశంలో ప్రభుత్వ ,ప్రైవేటు మరియు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు గల కోర్సులు మెడికల్ కోర్సులుగా పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో కేవలం సాధారణ విద్యకి మాత్రమే ఉండేది ,అయితే 2012బి 13లో శ్రీ ప్రతిభ పారామెడికల్ జూనియర్ కళాశాల ప్రస్తుత ప్రభుత్వ ఉపాధ్యాయులు హన్మంతరావు ఈ పాఠశాల వ్యవస్థాపకులు మొదటి నుండి పారామెడికల్ కోర్సులు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ మేల్, ఫిమేల్ కోర్సులు నిర్వహిస్తున్నామని వీటికి విద్యార్హత పదవ తరగతి వీటికి పరిమిత సీట్లు కలవు. ఈ కోర్సు చేయడానికి కాలపరిమితి రెండు సంవత్సరాలు,ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీ విద్యార్థులకు కేవలం స్కాలర్షిప్ సహకారంతో ఉచిత విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్నత విద్య చదివి నిరుద్యోగులుగా మారుతున్న ప్రస్తుత తరుణంలో తక్కువ సమయంలో ఈ కోర్సు చేసిన వెంటనే ఉద్యోగము లేదా స్వయం ఉపాధి పొందే కోర్సులుగా పేర్కొన్నారు. అలాగే కళాశాల యందు విద్యార్థులకు అవసరమగు గదులతో పాటు ల్యాబ్ సౌకర్యం కూడా కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారు ఇంటర్ తో సమానం అని మల్టీపర్పరి హెల్త్ వర్కర్స్ పూర్తి చేసిన వారు ఇంటర్ బైపిసి తో సమానం అని ఆ తర్వాత జీఎన్ఎమ్ కోర్సు చేసుకోవడానికి అవకాశం కలదు అని ఆయన పేర్కొన్నారు .మా కళాశాల యందు ఇదివరకు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ నందు బి స్వాతి 100/932 మార్కులు తెచ్చుకున్నదని అలాగే రేష్మ, శివమ్మ ,గాయత్రి ప్రతిభ చాటినారని ,మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ నందు శ్రీ అక్షయ1000/864 మార్కులు సాధించి ప్రతిభ సాధించారని, అంజనేయులు, అదేవిధంగా జయ కృష్ణ ,లోహిని, విద్యార్థులు ప్రతి ప్రసాదించి రెండవ సంవత్సరంలో 100% ఉతీర్ణత సాధించిందని ఆయన పేర్కొన్నారు. ప్రాక్టికల్స్ లో భాగంగా విద్యార్థులకు పట్టణంలోని ప్రభుత్వ ,ప్రైవేటు ఆసుపత్రి నందు ప్రాక్టీస్ నిమిత్తం కూడా పంపడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతం నందు ఫారం మెడికల్ కోర్సులకు స్థాపించినందుకు ప్రజలు విద్యార్థులు ప్రతిప కళాశాలకు అభినందనలు తెలియజేస్తున్నారు.



‘చేగువే రా ఆశయాలను కొనసాగిద్దాం ’



నవతెలంగాణ- పాన్‌గల్

చేగువేరా ఆశయాలను ప్రజల్లో తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తెలంగాణ గిరిజన సంఘంఅధ్యక్షులు బాల్య నాయక్ అన్నారు. పాన్గల్ వీపనగండ్ల మండలాల నుండి ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ నగరంలో రవీంద్ర భారతి లో చేగువేరా సంఘీభావ మద్దతుగా సభ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో వందల మంది కార్యకర్తలు తరలి వెళ్లారు. తెల్ల రాళ్లపల్లి జరిగిన ఫోటో వచ్చిందా సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చేగువేరా అమెరికా దేశాన్ని సామ్రాజ్యం వాదాన్ని వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహించారు. చేగువేరా ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మురళి ,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు వెంకటస్వామి, ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల పాల్గొన్నారు.



మైసమ్మ దేవతకు తగ్గిన భక్తుల రద్దీ



పెద్దకొత్తపల్లి: ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ దేవత జాతరకు ఈ ఆదివారం భక్తుల రద్దీ తగ్గింది. ఈ మైసమ్మ జాతరకు హైదరాబాద్, నాగర్‌కర్నూల్, కర్నూల్, అచ్చంపేట, వనపర్తి, గద్వాల్ తదితర జిల్లాల నుంచి భక్తులు వచ్చి మైసమ్మ దేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మైసమ్మ దేవత హుండి ఆదాయం రూ. 60వేలు వచ్చిందని ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు.

ఎల్‌వోసీ లెటర్ అందజేత



నవతెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డుకు చెందిన. అంజనమ్మా గత కొన్ని రోజులుగా గుండే సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆర్థిక పరిస్థతులతో మెరుగైన వైద్యచికిత్స చేయించుకో లేకపోయారు. స్థానిక నేతలు మర్రిజనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన సిఫార్స్‌మేరకు హైదరాబాద్ నిమ్స్‌ఆస్పత్రిలో వారికి మెరుగైన వైద్య చికిత్సకోసం సీఎం సహాయనిధి నుంచి రూ. 2 లక్షల 50 వేల ఎల్‌వోసీ లెటర్ మంజూరు చేయించి ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎంపీ రాములు



నవతెలంగాణ -వంగూరు

పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎల్‌వోసీ ద్వారా అన్నివర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. మండలంలోని పోల్కంపల్లి నిరుపేద కుటుంబానికి చెందిన బుదూరి లక్ష్మమ్మ మెరుగైన వైద్యానికి ఎంపీ రాములు తెలంగాణ ప్రభుత్వం ద్వారా రూ. 2.50 వేలు ఎల్‌వోసీ మంజూరు చేయించి ఆదివారం హైదరాబాద్‌లో తన నివాసంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కృషిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ సీఎంఆర్‌ఎఫ్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యానికి భరోసా కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సాయన్న, బాధితురాలి కుటుంబ సభ్యులు రొట్టె ఆంజనేయులు ఉన్నారు.

దళిత, గిరిజన ఆత్మగౌరవ సభకు తరలిన నాయకులు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

బిజినేపల్లి మండలంలో నిర్వహించిన దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి తరలివెళ్లారు. నాయకులు, కార్యకర్తలు మండలానికి చేరుకొని అక్కడి కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి విజయరెడ్డి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు దానం బాలరాజ్ ఆధ్వర్యంలో బిజినపల్లికి తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకరాంరెడ్డి, మాధవ్, బెన్నిసేవాగ్ తదితరులు ఉన్నారు.

తాడూర్: బిజినేపల్లి మండలంలో నిర్వహించిన దళిత, గిరిజన ఆత్మగౌరవ మహాసభకు మండల కాంగ్రెస్ శ్రేణులు శనివారం తరలివెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి బాలకృష్ణ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ఆగడాలు రోజురోజుకు హద్దుమిరిపోతున్నాయని దళితులపై దాడులు జరుగుతున్నాయని దళిత గిరిజనులకు ఆత్మగౌరవం లేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ కేసీఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి దళితులను అవమాన పరుస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బాలగౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

స్పౌజ్ ఉపాధ్యాయుల అరెస్టును ఖండిస్తున్నాం

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఒకే జిల్లాకు బదిలీ చేయాలని కోరుతూ శనివారం ఉపాధ్యాయ దంపతులు హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయం వద్ద ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతుండగా వారిపై లాఠీచార్జి చేసి, అక్రమ అరెస్టులతో పోలీస్ స్టేషనులకు తరలించడం సరికాదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయిరెడ్డి, నారాయణచారి, సతీష్ ఆదివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బదిలీలు పదోన్నతుల షెడ్యూలు విడుదల కాబోతున్న నేపథ్యంలో వేరువేరు జిల్లాల్లో విధులు నిర్వహిస్తూ ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయ దంపతులను ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం ఒకే జిల్లాకు చేర్చి వారికి న్యాయం చేయాలని వారు కోరారు.

రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో సత్తా చాటిన క్రీడాకారులు



నవతెలంగాణ- అచ్చంపేట

రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో నాగర్‌కర్నూల్ క్రీడాకారులు సత్తాచాటారు. మహిళల 35సంవత్సరాల విభాగంలో ఓవరాల్ చాంపియన్ షిప్ కైవసం చేసుకు న్నారు. జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 21, 22వ తేదీలలో మెదక్ జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించారు. 9వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. అన్ని విభాగాలలో కలిపి 6 బంగారు,7 రజత, 2 కాంస్య పథ కాలతోపాటు 35సంవత్సరాల పైబడిన మహిళల విభాగంలో జిల్లా క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారని తెలిపారు.15పథకాలతో సత్తచాటడం పాటు 35 సంవత్సరాల మహిళల విభాగంలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధిం చడంపై ఎర్ర నరసింహ, వైస్ ప్రెసిడెంట్ వడ్ల కమలాకర్, వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి రాజన్ గౌడ్ ,లీగల్ అడ్వైసర్ కర్నాటి శ్రీనివాసులు,సభ్యులు మహేష్, పాటు జిల్లా మాజీ క్రీడాకారులు,క్రీడాభిమానులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. మహిళల 35 సంవత్సరాల పై బడిన విభాగంలో జే. లక్ష్మి 100మీటర్ల పరుగుపందెం, లాంగ్ జంప్ లలో స్వర్ణ పతకాలు, ట్రిపుల్ జంప్‌లో కాంస్య పతకం, సుభాషిణి 200, 400 మీటర్ల పయాదవ్ పందెంలో స్వర్ణ పతకాలు, 800 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం, పురుషుల 35 సంవత్సరాల పైబడిన విభాగంలో రాందాస్ 5 కిలో మీటర్ల వాకింగ్‌లో స్వర్ణపథకం, 10కిలో మీటర్ల పరుగులో రజత పతకం, 5కిలో మీటర్ల పరుగు పందెంలో కాంస్య పత కం, 40సంవత్సరాల పైబడిన విభాగంలోలక్ష్మణ్ జావెలిన్ త్రోలో స్వర్ణ పతకం, 200మీటర్ల పరుగుపందెంలో రజత పతకం, 45సంవత్సరాల పైబడిన విభా గంలో పూల్యానాయక్ 800, 200మీటర్ల పరుగు పందెంలో రజత పతకాలు, 100మీటర్ల పరుగులో కాంస్యపతకం, బారయ్య ట్రిపుల్ జంప్‌లో రజత పథకాలు సాధించినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనుయాదవ్ తెలిపారు. రాష్టస్థాయి పోటీలలో పతకాలు సాధించిన జిల్లాజట్టు క్రీడాకారులను అసోసియేషన్ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయు లు సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు అభినందించారు.

చూస్తే అందం.. పిలిస్తే విషం

- పక్షివాలని ప్రాణాంతకర చెట్లు.. • పట్టణంలో విస్తరించిన కోనోకార్పరస్ చెట్లు

నవతెలంగాణ -అచ్చంపేట

పర్యావరణ పరిరక్షణ అహ్లాదకరమైన వాతావరణం ఉండాలని ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం హరితహారం పథకం కింద మొక్కలు పెంచడం జరుగుతుంది. హరితహారం పథకం లక్షల ప్రజా ధనం ఖర్చు చేస్తున్నారు. అందులో భాగంగానే... అచ్చంపేట పురపాలక సంఘం అధికారులు, పాలకులు పట్టణంలోని ప్రధాన రహదారి డివైడర్ మధ్యలో హరితహారం పథకం కింద అందం కోసం, పర్యావరణ రక్షణ కోసం మొక్కలు నాటారు. కోనో కార్పొరస్ మొక్కలను నాటారు. పట్టణంలోని ప్రస్తుతం అవి పెరిగి పెద్ద వృక్షాలను తలపిస్తున్నాయి. సహజంగా చెట్లు మానవాళిని, జీవకోటికి ఆహ్వానిస్తాయి. హక్కున చేర్చుకుంటాయి. చెట్లు ఆక్సిజన్.. అందిస్తాయి మనిషి ఆయుషుని పెంచుతాయి. కానీ మానవ మనుగడకు హాని చేసే ..చెట్లు కార్పొరస్ చెట్లు అని వృక్ష శాస్త్రవేత్తలు వెల్లడించారు. తక్కువ సమయంలో ఎక్కువ ఎత్తులో పెరిగి కోనొ కార్పరస్ మొక్కలను పెంచారు. వీటివల్ల మనుషులకు , పక్షులకు ప్రాణ నష్టం జరుగుతుందని తెలుసుకొని ప్రభుత్వాలు ఈ మొక్కలను పెంచడం, నాటడం నిషేధించారు. అచ్చంపేట పురపాలిక అధికారులు లక్షల ఖర్చు చేసి విష గాలలును ఇచ్చే మొక్కలను పెంచుతున్నారు. కోనొ కార్పొరస్ చెట్లు ప్రాణాలు పోతాయని తెలుసుకొని ఇప్పటికే కొన్ని మున్సిపాలిటీలలో ఈ చెట్లను నిషేధిస్తూ నాటిన తొలగించారు. కానీ అచ్చంపేట పట్టణంలో అధికారులు పట్టించుకోవడం లేదు. కరొన సోకిన వ్యక్తి శ్వాసకోశ సమస్యలతో ఎలా ఇబ్బందులు పడతారో... ఈ చెట్ల నుంచి పీల్చుకునే గాలితో అంతటి ప్రమాదం ఉంటుందని పర్యావరణవేత్తలు వెల్లడిస్తున్నారు. అదేవిధంగా భూమి లోపటికి 80 మీటర్ల లోతువరకు వీటి వేర్లు వ్యాపించి భుగర్భ జలాలను పీల్చుకుంటాయని భూగర్భ జల నిపుణులు ప్రభుత్వాలకు నివేదికలు ఇచ్చారు. సమాజంలో జీవకోటికి ప్రాణహాని తలపెట్టే కోనొ కార్పొరస్ చెట్లను కింది వేర్ల నుంచి తొలగించాలని పర్యావరణవేత్తలు, ప్రజలు కోరుతున్నారు.

చెట్లను తొలగిస్తాం

ఇంతకుముందు పనిచేసిన అధికారులు ఈ చెట్లను నాటారు. ఆ చెట్లు గాలి పీల్చడం వల్ల మనుషులకు అని కలుగుతుందని తెలిసింది. త్వరలోనే చెట్లను తొలగిస్తాం. వాటిస్థానంలో కొత్త మొక్కలను ఏర్పాటు చేస్తాం.

-మున్సిపల్ కమిషనర్, బలరాం నాయక్, అచ్చంపేట



డివైడర్ మధ్యలో నాటిన కోనొకార్పరస్ చెట్లు

ఉచిత వైద్య శిబిరం విజయవంతం



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కొమ్ము మధు

- ఎంపీపీ కొమ్ము మధు

నవతెలంగాణ - తెలకపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో ఉచితవైద్య శిబిరాల ఏర్పాటు చేయడంతో పేదరోగులకు, ప్రజలకు ఆరోగ్యకరంగా మేలు జరుగుతుందని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. ఆదివారం మండలంలోని గడ్డంపల్లిలో హైదరాబాద్ అంకిత్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్థిక స్తోమత లేని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులకు, నిరుపేదలకు ఉచితవైద్య క్యాంపులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా అంకిత్ స్పెషలిస్ట్ డాక్టర్లు గ్రామప్రజలకు బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, మరియు ఇతరులకు వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ జి మమత, డాక్టర్లు నవీన్, శ్రీకాంత్ రెడ్డి, ఆసుపత్రి వైద్యసిబ్బంది, రైతుబంధు అధ్యక్షుడు మధు, సాగర్, విద్యాకమిటీ చైర్మన్ తిరుపతయ్య, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రవికుమార్, గణేష్, కృష్ణయ్య, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

సర్పంచ్ నిరంజన్ గౌడ్‌పై దాడి దారుణమైన ఘటన



మాట్లాడుతున్న బోల్గం దివాకర్ గౌడ్

- బీసీ యువజన సంఘం కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు

నవతెలంగాణ - ఊరుకొండ

నర్సంపల్లి సర్పంచ్ నిరంజన్ గౌడ్ పై బీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం దారుణమైన ఘటన అని బీసీ యువజన సంఘం కల్వకుర్తి డివిజన్ అధ్యక్షుడు బోల్గం దివాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండలంలో ఉన్న 401, 402, 403, 410 వెంచర్‌కి ఇరువైపుల ఉన్న రేవల్లి రాచాలపల్లి, ఉరుకొండ గ్రామానికి వెళ్లే రహదారిని అక్రమించినందున సరైన క్రమంలో లేకపోవడంతో నర్సంపల్లి సర్పంచ్ నిరంజన్‌గౌడ్ అధికారులకు ఫిర్యాదు చేసిన మేరకు, అధికారులు గురువారం అక్కడ ఉన్న సమస్యను వీక్షించేందుకు వచ్చినందున అక్కడే వారు చేసిన అవకతవకలు వివరిస్తుండగా ప్రధాన కూడలిలో ఉన్న వెంచర్ యొక్క యాజమానికి సంబంధించిన కొందరు వ్యక్తులు, నిరంజన్‌గౌడ్ అధికారులతో సంబంధించిన విషయం మాట్లాడుతుండగా బీఆర్ ఎస్ పార్టీకి చెందిన వ్యక్తులు దాడిచేయడం చాలా దుర్మార్గమైన సంఘటన.. ప్రశాంతంగా ఉన్న మండల కేంద్రాన్ని రాజకీయంగా ఇరువర్గాల నేతల మధ్య వాగ్వాదాలు సృష్టిస్తే సహించేదిలేదని బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు బోల్గం దివాకర్ గౌడ్ హెచ్చరించారు. బీసీ వర్గానికి చెందిన నర్సంపల్లి సర్పంచ్ నిరంజన్‌గౌడ్‌ని ఒక్కడినే చేసి అతను ప్రతిపక్ష పార్టీకి చెందిన సర్పంచ్ అని వెంట ఎవరు లేరు అనే ఆలోచనతో హత్య చేసేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. మండల పోలీస్ అధికారులు తక్షణమే నిరంజన్‌గౌడ్‌పై దాడి చేసిన దుండగులపై చట్టరీత్య కేసునమోదు చేసి వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అరవింద్ గౌడ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- బీఎంసీ పార్లమెంట్ ఇన్‌చార్జి గడ్డం విజయ్



నవతెలంగాణ -కందనూలు

జిల్లాలోని బీజ్నపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న దళిత, గిరిజన ఆత్మగౌరవసభ ఫ్లెక్సీలను బీఆర్ఎస్ నాయకులు చించివేస్తూ చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడడాన్ని బహుజన్ ముక్తి పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి గడ్డం విజయ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరగుతూ నియంత్రుత్వ దోరణితో ప్రవర్తిస్తూ చట్టాన్ని అతిక్రమించి ఇతర పార్టీల ఫ్లెక్సీలు చించే నీచ స్థితికి దిగజారిపోయారని ఇలాంటి వారిపై చట్టరిత్యా చర్యతీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళిత, గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందని అధికాపార్టీ దళితబంధు పేరుతో రాష్ట్రంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి 17,500 కోట్లు ప్రకటించి, నియోజకవర్గానికి 1500 మందికి ఇస్తానంటూ సీఎం కేసీఆర్ ఆశచూపిస్తూ దళితులను మోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు దళిత గిరిజనులను ఆత్మగౌరవ సభలపేరుతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఓటుబ్యాంకు రాజకీయాలు చేస్తూ దళిత, గిరిజనుల ఓట్లు దండుకోవడానికి దళిత గిరిజనులపై మొసలి కన్నీరు కారుస్తున్నాయని అన్నారు. అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళ్తున్న బహుజనముక్తి పార్టీ ద్వారానే బహుజనులందరూ ఏకమైయ్యి రాజ్యాధికారం సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్‌ముక్తి మోర్చా నియోజకవర్గ ఇన్‌చార్జి కావలి రామకృష్ణ, మాలమహానాడు జిల్లా నాయకులు జెట్టి సత్యం, బీసీ సంఘం జిల్లా నాయకులు మల్లెల భాస్కర్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

నేడు గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

నవ తెలంగాణ- వెల్దండ

మండల గౌడ సంక్షేమ సంఘం 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మట్ట వెంకటయ్య గౌడ్ తెలిపారు. ఆదివారం వెల్దండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేడు మండలంలోని కొత్తపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్ ఫంక్షన్‌హాల్ లో నిర్వహించే క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్, జై గౌడ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షుడు వట్టికూటి రామారావు గౌడ్, ఇతర గౌడ సంఘం రాష్ట్ర నాయకులు గౌడ ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని గౌడ సంఘం నాయకులు,కార్యకర్తలు, గీత కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, గౌడ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిర్మన్ దాస్ నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణు గౌడ్, నాయకులు మదన్ గౌడ్, పాలశ్రీను గౌడ్, చంద్రకాంత్ గౌడ్, జగన్ గౌడ్



మహా ధర్నా కరపత్రాలు విడుదల



నవతెలంగాణ- కోడేరు

మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో దండోరా మహాధర్నా కరపత్రాలను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరపాగ చంద్రబాబు మాదిగ, జిల్లా అధ్యక్షుడు కలుమూరి కృష్ణమాదిగ, జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ సెల్వది వెంకటయ్య మాదిగల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరపగ చంద్రబాబు మాట్లాడుతూ.. దళితబంద్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంద న్నారు. దళిత కుటుంబాలకు అందరికీ ఇచ్చి న్యాయం జరిగేటట్లు చొరవ తీసుకోవాలన్నారు. వచ్చేనెల 3న కలెక్టర్ కార్యాలయం ఎదు ధర్నాకు జిల్లాలోని మాదిగలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా వచ్చేనెల 14న ఇందిరాపార్క్ దగ్గర జరగబోయే మహాధర్నాని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు దేవరాపోగు కుర్మయ్యమాదిగ, జిల్లానాయకులు ఎల్లేపోగు చందుమాదిగ, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు పుట్టపాగా మధు మాదిగ, నాయకులు భాస్కర్‌మాదిగ, మారుతీ, హరిబాబు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీపీ పరామర్శ



నవ తెలంగాణ- వెల్దండ

హైదరాబాద్‌లోని మలక్‌పేట్ ప్రభుత్వాస్పత్రిలో వైద్యం వికటించి మృతి చెందిన బాలింత మహిళ సిరివెన్నెల కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎంపీపీ జయప్రకాష్ పరామర్శించి ఓదార్చారు. వైద్యుల నిర్లక్ష్యంతో నిండు గర్భిణి మృతి చెందడం సమసమాజానికి సిగ్గుచేటన్నారు. ప్రభుత్వపరంగా నష్ట పరిహారం అందించేందుకు తన వంతు కృషిచేస్తానన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎంపీపీ తోపాటు అంజయ్య, తిరుపతయ్య, జంగయ్య, జగదీష్ ఉన్నారు.

నల్లమల్లలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం

- టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ మోపతయ్య



నవతెలంగాణ- అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ మోపత య్య అన్నారు. ఆదివారం నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని రంగాపూర్ నిరంజన్ షావాలి దర్గాలో ప్రత్యేక పార్థనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈనెల 27 నుండి నారా లోకేష్ కుప్పం నుండి శ్రీకాకుళం వరకు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేయడం జరుగుతుందని , వారి పాదయాత్ర ద్వారా ఆంధ్ర ప్రదేశ్, లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాకతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో కొత్త శోభ సంతరించుకుందన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని తెలుగుదేశం పార్టీ స్థాపించారు. అదే తరహాలో రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేరు మార్చి తెలంగాణలో అమలు చేస్తున్నారని, బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక మిగులు బడ్జెట్ తో రాష్ట్రం నేడు అప్పుల ఊబిలో తెలంగాణ రాష్టం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమలు కానీ హామీలతో ఇస్తు.. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని, ఎన్నికలు దగ్గర వస్తుండడంతో ఉద్యోగాల నోటిఫికేషన్లు వెస్తు.. నిరుద్యోగులను మళ్ళి మోసం చేయటానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారు. నిరుద్యోగులు గమనించాలని, ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని సుచించారు. ఎనిమిది ఏళ్ల తెలంగాణ పాలనలో ఒక్క టీచరు ఉద్యోగం భర్తీ చేయలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాశన్న, మల్లేష్, ఎట్టయ్య, నిరంజన్, బాబు, సత్యనారాయణ,ఇస్మాయిల్, కాశిం, మహేష్, తదితరులు ఉన్నారు.

పండిత పోస్టులు పండితులకే ఇవ్వాలి

నవతెలంగాణ- కందనూలు

జేపీసీ ఆధ్వర్యంలో పండితులు, పీఈటీలు కలిసి జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివారం కార్యచ రణ లో భాగంగా పండిత పోస్టులు పండితులకే ఇవ్వాలని ఎమ్మెల్యే మర్రిజ నార్ధన్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వాలని చర్చిం చుకుని దాదాపుగా 50మంది పండిత, పీఈటీలు కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు వెళ్లి ఎమ్మెల్యే లేని కారణంగా వారి ప్రతినిధికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు విజయ్‌కుమార్, శ్రీనివాసులు, శేఖ ర్యాదయ్య, శేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

గద్వాల. నారాయణపేట

4

సోమవారం 23 జనవరి 2023

మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు..



నవ తెలంగాణ -వెల్దండ

గాంధీభవన్‌లో జరిగిన యువజన కాంగ్రెస్ రాష్ట్రస్థాయి సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ రావుఠాక్రేను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్లపల్లి శేఖర్ మర్యాద పూర్వకంగా కలిసి శాల్వకప్పి సన్మానించారు. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల పాలన ను గద్దే దింపెందుకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో ఫిబ్రవరి 6న జరిగే "హాత్ సే హాత్ జోడోతో రాష్ట్రంలో ప్రతి గుండెను తట్టేది శగా యువజన కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

బాధితకుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - అయిజ

పట్టణంలో భరత్‌నగర్ కాలనీకి చెందిన మెకానిక్ షరీఫ్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. షరీఫ్ కుటుంబం ఆర్థిక ఇబ్బందు ల్లో ఉండడంతో తోటిమెకానికులు బాధిత కుటుంబానికి జిల్లా బైక్‌మెకానిక్ యూనియన్ తరపున రూ. 1,13,750 వేలు, అలాగే మాజీ గ్రంథాలయు చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి తనవంతు సాయంగా రూ. 25 వేల సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బైక్‌మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు సుధా కర్‌చారి, ప్రధానకార్యదర్శి బీచుపల్లి, ఉపాధ్యక్షుడు దేవరాజ్ ట్రేజరర్ చాంద్, జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రాజెందర్‌రెడ్డి, జిల్లా సహా యక కార్యదర్శి బోయసత్యం, చాంద్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - అయిజ

మండలంలో ఆదివారం ఏర్పాటుచేసిన ఆర్ఎంపీ పీఎంపీ గ్రామీణ వైద్యుల వైద్యవిజ్ఞాన అవగాహన సదస్సుకు నోబుల్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి కర్నూలు డాక్టర్ శివకృష్ణ, ఎంఎస్ ఆర్థో డాక్టర్ సంధ్య హాజరై నూతన క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం రహీం, రాష్ట్ర కార్యదర్శి రాజు, జిల్లా గౌరవ అధ్యక్షుడు పి సుందరరాజారావు, సి శ్రీని వాసులు, కో-శాధికారి మధుకుమార్, రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎంసీ మధు, ఉపాధ్యక్షుడు భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలకు కనెక్షన్ ఇవ్వండి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



నవతెలంగాణ -ధరూరు

కేటీదొడ్డి మండలం చింతలకుంటలో ప్రధానరోడ్డు సమీపంలోని చాలా రోజుల క్రితం నుంచి సీసీ కెమెరాలకు ఎలాంటి కనెక్షన్ ఇవ్వకుండా అలాగే వదిలేశారని దీంతో కొంతమంది దొంగతనాలకు అలవాటు పడుతున్నారని ఈ విషయంపై స్పందించి సీసీ కెమెరాలకు కనెక్షన్ ఇవ్వాలని నడిగడ్డ హక్కుల పోరాటసమితి నాయకులు స్థానిక పోలీసులకు వినతిపత్రంఅందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అంజి, ఏసన్న, భీమన్నగౌడ్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలకు జీరో సర్వీస్ ఇవ్వాలి

- డీటీఎఫ్ డిమాండ్



నవతెలంగాణ -కందనూలు

తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేసే సందర్భంలో జిల్లా డీఈవో గోవిందరాజులుకి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లాశాఖ వినతిపత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం లో ఉపాధ్యాయుల పోరాటాల ఫలితంగా ఎట్టకేలకు బదిలీలు, పదోన్నతులు చేపట్టడానికి అంగీకరించిన నేపథ్యంలో జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సీనియార్టీ లిస్టు తయారు చేయడంలో లోపాలు లేకుండా, పారదర్శకంగా తయారు చేయాలని, అదేవిధంగా జిల్లాలో ఉన్న మొత్తం ఖాళీలను చూయిం చాలని, సీనియార్టీ లిస్టులను ఉపాధ్యాయుల క్యాడర్ వారీగా తయారుచేసి అందరికీ అందుబాటులో ఉంచాలన్నారు. తప్పొప్పులను సవరిం చుకోవడానికి తగిన సమయం ఇవ్వాలని డీఈవోకి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

- రూ. 4.60 కోట్లతో బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- ఎమ్మెల్యే అబ్రహం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

నవతెలంగాణ- అలంపూర్

గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభు త్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. ఆదివారం అలంపూర్ మండల పరిధిలోని ర్యాలం పాడు, సుల్తానాపూర్, జిల్లెలపాడు గ్రామాలకు రవా ణా సౌకర్యం కల్పించేం దుకుగాను రూ. 4 కోట్ల 60 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ.. స్వతంత్రం వచ్చిన నాటి నుంచి మండల కేంద్రానికి నది అవతలి భాగంలో ఉన్న ర్యాలంపాడు, సుల్తానా పూర్, జిల్లెలపాడు గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేద న్నారు. 40 కోట్లతో చేపట్టిన తుంగభద్ర బ్రిడ్జి పను లను పూర్తి చేయించానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడ్డారని, మూడు గ్రామాల ప్రజల విద్యుత్ సమస్య పరిష్కరించేందుకు రూ.15 లక్షలతో విద్యుత్ పను లు పూర్తిచేసి నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నా మన్నారు. ఒక కోటి 50 లక్షలతో మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి ఇంటింటికి త్రాగు నీరు అందిస్తు న్నామని, మూడు గ్రామాల్లో 30 లక్షలలతో సీసీ రోడ్లు వేయించామన్నారు. గ్రామాల్లోని బీఆర్ఎస్ నా యకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు విభేదాలు మాని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అనం తరం అలంపూర్ పట్టణంలోని మూడవ వార్డులో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్ర మం లో మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్, ర్యాల ంపాడు గ్రామ సర్పంచ్ కుబ్రాసర్దార్, సుల్తానాపురం సర్పంచ్ రమణమ్మ, జిల్లెలపాడు సర్పంచ్ శ్రీనివా సులు, ఎంపీటీసీ రజియారఫీ, పీఆర్ఏఈ శ్రీనివా సులు, మున్సిపల్ వైస్ చైర్మన్‌శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు సుదర్శన్ గౌడ్, జయలక్ష్మి, లక్ష్మీ దేవమ్మ, కో- ఆప్షన్ సభ్యుడు అల్లభకాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీచుపల్లి, ఉపాధ్యక్షుడు నర్సన్‌గౌడ్, బీఆర్ఎస్ నాయ కులు నాగరాజుయాదవ్, ధనంజయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లక్ష్మన్న, రమణ, ముక్తార్ ఉన్నారు.

ఫుడ్ ఇన్స్పెక్టర్ మీ చిరునామా ఎక్కడ..?

- నాసిరకం ఆహార పదార్థాలతో రోగాల బారిన పడుతున్న ప్రజలు

నవతెలంగాణ - తిమ్మాజీపేట

తిమ్మాజీపేట మండలానికి ప్రతిరోజూ వందల సంఖ్యలో జనం రాకపో కలు సాగిస్తున్నారు. భోజనం చేయాలంటే మంచి హెూటల్ ఎక్కడ ఉందని ఆరా తీస్తారు. కానీ ఏ హెూటల్‌కు పోయినా నాసిరకం భోజనమే అందిస్తున్నారు. రోజు రోజుకూ మండలంలో కొన్ని రకాల కూరలను ఫ్రిజ్‌లల్లో పెట్టి మర్నాడు వేడి చేసి అమ్ముతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు తాజాగా అందించాల్సిన పదా ర్థాలను అందించకుండా మరుసటిరోజు ఆ పదార్థాలకు మసాలా చల్లి ప్రజల ఆరో గ్యాలతో చెలగాటమాడుతున్నారు. వంటనూనె కలాయిలో పోసి దాంట్లోనే వడ, పూరి, బోండా అన్ని రకాల ఐటంలను ఉదయం నుండి సాయంత్రం వరకూ మా ర్చడం చేస్తున్నారు. చేపఫ్రై.. చికెన్ ఫ్రై.. బోటి, తలకాయ అంటూ పది రోజు లు నిల్వ ఉన్న చేపలు, కోడి మాంసానికి కోటింగ్ వేసి నూనెలో ఫ్రై చేస్తున్నారు. అవి తిన్న ప్రజలు అల్సర్, కేన్సర్ తదితర రోగాల బారిన పడుతున్నారు. ఏ డాక్టర్ వద్ద కు వెళ్లినా బయటి జంక్ ఫుడ్ తినొద్దని సలహాలు, సూచనలు చేస్తున్నారు. దీంతో హెూటల్‌లో బిల్లు, హాస్పిటల్ బిల్లులతో ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయి. బర్గర్లు, ఫిజ్జాలు, కేక్‌లు, కూల్ కేకులు, దిల్‌పసంద్ వంటి భలే పసంద్ అన్నట్లు లొట్టలు వేస్తూ ఆరగిస్తున్నారు. అవి తిన్న తర్వాత అనారోగ్యం బారిన పడుతున్నా రు. ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఎక్కడ ఉందో కాన రావడం లేదని ప్రజలు తెలిపారు. కనీసం ఆహార పదార్థాలు బాగా లేనప్పుడు మా కు సమాచారం ఇవ్వండి అంటూ ప్రజలకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహిం చిన దాఖలాలు లేవని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పర్యవే క్షణ ఎప్పుడు చేస్తాడో.. ఆయన ఎక్కడ వుంటాడో ఒక్కసారి ఆయన్ను చూడాలని రోగాల బారిన పడుతున్న ప్రజలు కోరుకుంటున్నారు.. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పేరు, నెం బర్ సాక్షాత్తు మీడియాకు కూడా తెలియదనీ, ఏ కార్యాలయంలో వాళ్లనంబర్ కనిపించదనీ, ఇప్పటికైనా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారని నవ తెలంగాణకు తెలిపారు. అదేవిధంగా మం డల అధికారులు మేల్కొని ఇలాంటి వ్యాపారాలు నిర్వహిస్తున్నా కేంద్రాల పై దాడు లు చేయాలని ప్రజల ఆరోగ్యాన్ని దర్శించాలని డిమాండ్ చేశారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ



నవ తెలంగాణ -వెల్దండ

వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి గ్రామానికి చెందిన లింగయ్య గౌడ్ పేరిట మంజూరైన సీఎం సహాయ నిధి రూ. 40 వేల చెక్కును సర్పంచ్ రామచంద్ర రెడ్డి, నాయకులు హరి కిషన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

జోగులాంబ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- ధ్వజారోహణానికి హాజరైన ఎమ్మెల్యే అబ్రహం

నవతెలంగాణ- అలంపూర్

అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన ఐదవ శక్తిపీఠం జోగులాంబ దేవి వార్షిక బ్ర హ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుండి బాలబ్రహ్మేశ్వర స్వామివారి ఆనతి స్వీకరణ, మహాగణపతి పూజ, ఋత్విక్ వరుణం, పుణ్యాహ వచనం, యగశాల ప్రవేశం, మహాకలశ స్థాపన తదితర కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం నిర్వహించిన ధ్వజారో హణం కార్యక్రమానికి ఎమ్మెల్యే అబ్రహం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆల యం కా ర్యనిర్వహణాధికారి పురేంధర్ కుమార్, చైర్మన్ బి. శ్రీనివాస రెడ్డి, ధర్మకర్తలు ఉషా దేవి, పి. జయన్న, విష్ణువర్ధన్ రెడ్డి, ఆలయ ముఖ్య అర్చకులు డి. ఆనంద్ శర్మ, శ్రీకాంత్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలి



నవ తెలంగాణ -ఊట్కూర్

నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని జిల్లా జలసాధన సమితి కో కన్వీనర్ నరసింహ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బిజ్వార్‌లో జీవో 69అమలు చేసి నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని జిల్లా జలసాధన సమితి కో-కన్వీనర్ హెచ్ నర్సింహ ఆధ్వర్యంలో రైతులురాష్ట్ర ఐటీ, పురపాలక శాఖమంత్రి కే. తారక రామారావు చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ 69జీవో జారీచేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ జీవో రద్దుచేసి జిల్లా రైతులకు సాగునీరు రాకుండా చేసిందన్నారు. గవర్నర్ జారీచేసిన 69 జీవో అమలు చేసి ఈ ఎత్తిపోతల చేపట్టింటే నేడు జిల్లాలో రైతులు సంతోషంగా మూడు పంటలు పండించేవారని అని తెలిపారు. ఈ జీవో ద్వారా జూరాల ప్రాజెక్టులోని 7.10 టీఎంసీల నికర జలాల ద్వారా పేట జిల్లాలోని 10 మండలాలు లక్ష ఎకరాలకు సాగునీరు వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం సీఆర్ తెలంగాణ రాష్ట్రంలో కృష్ణానది నారాయణపేట జిల్లాలో ప్రవేశించి నేటికీ పేట జిల్లా రైతులకు సాగునీరు ఎందుకు రాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. 69 జీవో అమలు చేసి పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు కుర్మన్న, రాజు, నగేష్ గౌడ్, నారాయణ గౌ డ్, రాఘవేంద్ర, లక్ష్మణ్, గున్నప్ప, వీరస్వామి, గోవింద్, తిమ్మప్ప పాల్గొన్నారు.

అక్రమ దాబా సిట్టింగ్లు ఆగేనా?

- గతంలో రెండు ప్రాణాలు బలి
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట పట్టణానికి కూత వేటు దూరంలో సింగారం చౌరస్తాలో అక్రమంగా సిట్టింగ్ దాబాలు చలామణి అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇందుకు దాబాల మేనేజ్మెంట్ శరణప్ప దాబాల అధ్యక్షుడు సంబంధిత అధికారులకు కాసులు చెల్లిస్తున్నామని అంటున్నారు. గతంలో ఇక్కడనే రెండు ప్రాణాలు బలి అయినను కొన్ని రోజులు సిట్టింగ్లను నిలిపివేసి మరి యధాతథంగా మూడు పెగ్గులు ఆరు ముక్కలుగా చలామణి అవుతున్నది. మందుబాబులు రోడ్డులో ర్యాష్‌గా డ్రైవింగ్ చేస్తూ పాదాచారులకు ఇబ్బందికరంగా మారుచున్నది. చాలాసార్లు పాదాచార్లకు మందు బాబుల నుండి యాక్సిడెంట్లు కూడా జరిగిన సంఘటన లేకపోలేదు. ఇదంతా దాబాల అధ్యక్షుడు శరణప్పకను సైగల్లో కొనసాగుతున్నది. ఎక్సైజ్ అధికారులకు చరవాని ద్వారా సమాచారంకోసం ఫోన్ చేసినను స్పందించడం లేదు. రేపు ఇక్కడే రాష్ట్ర ఐటీ పుర పాలక శాఖ మంత్రివర్యులు కలెక్టర్ కార్యాలయ భూమి పూజకు విచ్చేయు చున్నా రు. సింగారం చౌరస్తా లో సుక్క ముక్కకు పెట్టింది పేరు నూతనంగా నిర్మించ బోయే కలెక్టరేట్ సముదాయ దగ్గరలో అనధికారకంగా దాబాలో కొనసాగుతున్న అధికారులు కానీ సివిల్ పోలీస్ అధికారులు కానీ పట్టించుకోకపోవడం ఏంటనే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దాబాల ములంగా ఎంతమంది గాయలపాలైనను ఎవరూ పట్టించకపోవడం ఏంటని సామాన్య ప్రజలు చర్చించుకోవడం జరుగుచున్నది. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ అక్రమ సిట్టింగ్ దాబాలపై చర్యలు తీసుకో వాలని ప్రజలు కోరుతున్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత : చైర్మన్ కేశవ్



నవతెలంగాణ -ధరూరు

పట్టణంలోని గద్వాల మున్సిపాలిటీ పట్టణ పరిశుభ్రతకోసం నిరంతరం కృషి చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బీఎస్‌కేశవ్ ఆదివారం తెలవారుజామున పాత బస్టాండ్, వైస్సార్‌సర్కిల్, బాలభవన్, కూరగాయల మార్కెట్, న్యూ బస్టాండ్, కృష్ణావేణి, ఫ్లై ఓవర్ మరియు తదితర ప్రాంతాలకు వెళ్లి శానిటేషన్, పారిశుధ్య పనితీరును తనిఖీచేశారు. అదేవిధంగా మరుగు కాల్వల పూడికతిత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్‌కేశవ్ మాట్లాడుతూ.. పట్టణ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని పట్టణంలో చిరువ్యాపారులు ఎక్కడ పడితే అక్క డ చైతచేదారాన్ని వేయకుండా మున్సిపాలిటీ వాహనాలలో వేయాలని సూచిం చారు. లేనియెడల నోటీసులు జారీచేసి వారికీ జరిమానా వేయాలని మున్సిపల్ జవాన్‌లకు తెలిపారు.

పట్టణ పరిశుభ్రతకోసం ప్రతి ఒక్కరూ పాటుప డాలని పట్ట ణ ప్రజలను కోరారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, శానిటే షన్‌పై ప్రత్యేకదృష్టి సారించాలని మున్సిపల్ అధికారులను చైర్మన్‌కేశవ్ ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో శానిటరీఇన్స్పెక్టర్ ఇన్‌చార్జి మన్సూర్ రెహమాన్, రంగన్న జవాన్లు పాండు, పరమేష్, నరసింహ, మారుతి, చిన్నవీరన్న, అనిల్ పాల్గొన్నారు.

దళితుల భూమి దళితులకు ఇప్పిస్తాం..

- ప్రజాస్వామ్యమా.. ఫ్యూడల్ ప్రభుత్వమా
- అక్రమ వెంచర్ లో ప్లాట్లు కొనొద్దు
- దాడి చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను వదిలిపెట్టం
- కోట్ల కోసం కోటి వేషాలు వేస్తున్న బీఆర్ఎస్ నేతలు
- సతీష్ మాదిగ

నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని కల్వకుర్తి జడ్చర్ల ప్రధాన రహదారికి ఇరువైపులా సర్వే నెంబర్లు 401, 402, 403, 410లో పాండురంగారావు కు చెందిన 45 ఎకరాల భూమి ఉండగా.. అందులో టేనెంట్ దార్లయిన అంతయ్య, ఎల్లయ్యలకు 38 ఈ 1970లో వచ్చిందనీ.. దళితుల భూమి దళితులకు ఇప్పించే వరకు పోరాటాలు చేస్తామని సతీష్ మాదిగ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్టాం డ్ సమీపం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అట్టి భూమిలో పర్మనెంట్ స్టే ఉన్నప్పటికీ అగ్రకుల అహంకా రంతో ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి దళితులను బెది రించి అక్రమంగా సంతకాలు చేయించుకుని పెత్తనం చెలాయించడం సరికాద న్నారు. జడ్చర్ల నియోజక వర్గంలో బడుగుబ లహీనవర్గాల ఎస్సీల భూములు ఎక్కడ ఉన్న. గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను సైతం తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా లాక్కోవడం చట్ట విరుద్ధమని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యమా.. ఫ్యూడల్ ప్రభుత్వమా.. అర్థం కాని అయోమయ పరిస్థితిలో బీఆర్ఎస్ పాలన కొనసాగుతుందని దుయ్యబట్టారు.

నర్సంపల్లి సర్పం చ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వాగుల్దాస్ నిరంజన్‌గౌడ్‌పై దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ వెంచర్‌లో ఏ ఒక్కరూ ప్లాట్లు కొనరాదని సూచించా రు. దాడులకు పాల్పడిన ఏ ఒక్క బీఆర్ఎస్ పార్టీ నాయకులను వదిలిపెట్టమని హెచ్చరించారు. క్రమశిక్షణకు మారుపేరైన తమను రౌడీలుగా, గుండాలుగా మార్చే పరిస్థితి తీసుకురావద్దని సూచించారు. ఈ సమావేశంలో ఓర్సు ఆంజనేయులు, శ్యాంసుందర్ రెడ్డి, పరశు రాములు మాదిగ, మహేందర్ మాదిగ, వెంకట్ నర్సు, ఆనంద్, శివ, కృష్ణ, శివుడు తదితరులు ఉన్నారు.

